# Diagnostic field visit to cotton crop at Singireddy Palem

SAKVK, Gaddipally conducted Diagnostic field visit to cotton crop On 28.07.2022 at Singireddy palem, Penpahad mandal at Suryapet district. D. Adarsh, SMS (Plant Protection) and A. Kiran, SMS (Soil Science) observed para wilt and sucking pests damage symptoms in the field and recommended measures like spraying with neem oil and imidacloprid / Acetamiprid / Acephate for sucking pests control. Drenching with COC + Urea + MOP and after one week drenching with Trichoderma + Pseudomonas for effective control of parawilt. A total of 10 farmers were participated.







## Press Clippings

# సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన

**పెన్‌పహాడ్ :** పత్తి పంటలో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కేవీకే శాస్త్రవేత్తలు కిరణ్, ఆదర్శ్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెంలో రైతులు సాగు చేస్తున్న పత్తి పంటలను పరిశీలించి మాట్లాడారు. పత్తి పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులు 19.19.19 లేదా మల్టీ కే 13.00.45 లేదా యూరియా 10గ్రా. లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలని తెలిపారు. భూమిలో తగిన తేమ ఉన్న సమయంలో గుంటుక, గొర్రుతో అంతర కృషి చేసి కలుపు నివారించుకోవచ్చని పేర్కొన్నారు. విత్తిన 25 నుంచి 30 రోజుల్లో వచ్చే గడ్డిజాతి, కలుపు మొక్కలను నివారించడానికి పైరిథాయోబాక్ సోడియం 1.25మి.లీ క్విజలోపా ప్ ఇథైల్ 2మి.లీ నీటికి కలిపి పిచికారి చేయాల



**జాగ్రత్తలు వివరిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు**

న్నారు. రసం పీల్చే పురుగులు, పేనుబంక, పచ్చ దోమ నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మీ. లీటరు లేదా అసిటామిప్రిడ్ 0.2 లీటర్ నీటికి లేదా అసిఫేట్ 1.5 మి.లీ నీటికి కలిపి పిచికారీ చేయాలని చెప్పారు. వారి వెంట రైతులు పచ్చిపాల సైదులు, పచ్చిపాల గంగయ్య, పేర్ల సైదులు, గుండాల లింగయ్య, గుండాల పెద్ద ఎలమంచయ్య ఉన్నారు.

# ప్రత్తి సాగులో మెళకువలపై రైతులకు అవగాహన

**మన తెలంగాణ/పెన్‌పహాడ్ :** మండల పరిధిలో గల సింగారెడ్డిపాలెంలో రైతులు సాగు చేస్తున్న ప్రత్తి పంటను గురువారం కెవికె శాస్త్రవేత్తలు ఎ.కిరణ్, డి.ఆదర్శ్ పత్తి క్షేత్రాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రత్తి పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులు అయిన, 19 19 19 లేదా యూరియా 10 గ్రాముల నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పంటలపై పిచికారి చేసుకోవాలని, భూమిలో తగిన తేమ ఉన్న సమయంలో గుంటుక, గొర్రుతో అంతర కృషి చేసి కలుపు నివారించుకోవాలని, విత్తిన 25 నుంచి 30 రోజులలో వచ్చే గడ్డి జాతి, వెడల్పుకు కలుపు మొక్కలను నివారించడానికి పైరిథాయోబాక్ సోడియం 1.25 మి.లీ. నివారించుకోచ్చునని కెవికె మృత్తిక శాస్త్రవేత్త తెలిపారు. వర్షాలు తగ్గిన తర్వాత ప్రత్తి పంట ఎండిపోవడం గమనించినారు. దీని నివారణకై 15 గ్రాముల యూరియా, 15 గ్రాముల మ్యురేట్ ఆఫ్ పొటాష్, 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ మిశ్రమాన్ని ఒక లీటరు నీటికి కలిపి ప్రత్తి చెట్టు మొదలు తడిసేటట్లు పోయాలని సూచించారు. రసం పీల్చే పురుగులు అయిన పెనుబంక, పచ్చదోమ వంటివి గమనించినట్లయితే వాటి నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. లీటరు లేదా అసిటామిప్రిడ్ 0.2 గ్రాము లీటరు నీటికి లేదా అసిపేట్ 1.5 మి.లీ. నీటి కి కలిపి పిచికారి చేసుకోవాలని కెవికె కీటక శాస్త్రవేత్త ఆదర్శ్ సూచించారు. కార్యక్రమంలో రైతులు ప చ్చిపాల సైదులు, గంగయ్య, సైదులు, గుండాల లింగయ్య, గుండాల పెద్ద ఎలమంచ య్య పాల్గొన్నారు.